జర్నీ

రావినూతల సువర్ణా కన్నన్

సెంట్రల్ స్టేషన్ వచ్చేపోయే ట్రైన్స్‌తోనూ, జనంతోనూ కిటకిటలాడిపోతోంది.

హైదరాబాద్–మద్రాస్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫామ్ మీద నిల్చివుంది! జనం సీట్లకోసమూ, బర్తులకోసమూ వెతుక్కుంటూ హడావిడిగా తిరుగుతున్నారు. పోర్టర్లు గంపెడు బరువుతో పరుగులు తీస్తుంటే...పట్టి చేతులతోనే వాళ్ళననుసరించలేక, హైరానా పడిపోతున్నారు కొందరు ప్రయాణీకులు.

బైట అంత గొడవగా వున్నా, ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా కూర్చుని, ఏకాగ్రతతో ఏదో పుస్తకం చదువుకుంటున్న వేణు ఎవరి సాధక బాధకాలతో నిమిత్తం లేనట్టు అలా చదువుకుంటూనే ఉన్నాడు.

వేణు ఒక ప్రఖ్యాత రచయిత! అందంగా, హుందాగా వుంటాడు...మితభాషి!

అతనికన్నా అతని రచనలు మరీ బావుంటాయి. అతను మాట్లాడుతుంటే మరీమరీ బావుంటుంది!

చాలామంది ఆడపిల్లలు అతన్నారాధిస్తారు, అతని ప్రమేయం లేకుండానే.

అతను ప్రస్తుతం చదివేది అతని నవలే! ప్రింటవగానే ఓసారి మళ్ళీ చదువుకోవడం, వాటిలోని తప్పొప్పుల్ని బేరీజు వేసుకోవడం అతని కలవాటు.

''ఎక్స్‌క్యూజ్‌మీ!''

తృళ్ళిపడి చూశాడు వేణు.

ఎదురుగా ఓ ఇరవై ఏళ్ళ యువతి చేతిలోని హేండ్‌బేగ్ ఎదురు సీట్లో పెట్టి, వేణుకేసి తిరిగి —

''ప్లీజ్!...మీ పెన్నోసారి ఇస్తారా?'' అంది.

ఆమెలాగే...ఆమె గొంతుకూడా స్వీట్‌గా వుంది.

''ష్యూర్ ...'' అంటూ లేచి పెన్నుతీసి ఆమె కిచ్చాడు వేణు.

అతనికి థాంక్స్ చెప్పి, ఓ తెల్లకాయితం మీద ఏదో రాసి పెన్నుతిరిగి ఇచ్చేసింది.

చేతిలోని కాయితాన్ని నాలుగు మడతలుగా మడిచి కంపార్ట్‌మెంట్ పక్కన నిల్చున్న ఓ వ్యక్తికిచ్చి —

''ఇదుగో! యాదవ్! ఇది అమ్మకిచ్చెయ్యి!... ఆఁ... నేను జాగ్రత్తగానే వెళ్తాను గానీ... ఇంక నువ్వెళ్ళిపో!'' అంది.

బహుశా అతను వారి సర్వెంట్ కావచ్చు. ఓసారి వినయంగా ఆమెకి నమస్కరించి వెళ్ళిపోయాడు.

ఆమె తన సామాన్లన్నీ ఓ చోట పొందిగ్గా పెట్టుకుని తన సీట్లో కూర్చుని తను తెచ్చుకున్న పుస్తకం తిరగెయ్యడం మొదలుపెట్టింది.

ఓరకంట అంతా గమనిస్తున్నాడు వేణు. అయితే... ఆ సంగతి ఆమెకి తెలియనివ్వకుండా పుస్తకం సీరియస్‌గా చదివేస్తున్నట్టుండిపోయాడు.

ట్రైన్ పెద్దగా రంకెపెట్టి బయల్దేరింది కంపార్ట్‌మెంట్‌లో చిత్రంగా వేణు, ఆమె తప్ప మరెవ్వరూ లేరు.

అతని మౌనం ఆమె కేమాత్రం నచ్చలేదని మధ్య మధ్య అతనికేసి చూసే ఆమె చూపులే చెప్తున్నాయి!

ట్రైన్ వేగం పుంజుకుంది!

''సర్!... ఈ పుస్తకం...''

''తీసుకోండి!'' ఆమె మాట పూర్తి కాకుండానే తన పక్కనున్న ఓ మేగ్జైన్ ఆమె సీట్లో పడేస్తూ అన్నాడు వేణు.

''థాంక్యూ!'' అంటూ పుస్తకం తిరగేస్తున్న ఆమె తృళ్ళిపడింది!... అసలే పెద్దవైన ఆమె కళ్ళు మరీ పెద్దవయ్యాయి. ఆనందం ముఖమంతా నిండిపోయింది.

''సర్!... మీరు... రైటర్ వేణుమాధవ్ గారా?'' ఉత్సాహంగా అంది.

వేణు వింతగా చూశాడామెకేసి.

''చెప్పండి సర్! మీరు... వేణుమాధవ్ గారే కదూ?'' అదే ఉత్సాహంతో అంది.

''అవును!'' అన్నాడు వేణు.

ఇలాంటివతనికి కొత్తకాదు.

''అబ్బ! ఇవాళెంత మంచిరోజు మాధవ్ గారూ! మీ రచనలంటే నాకు చచ్చే ఇష్టం!... మార్కెట్‌లోకి వచ్చీరాగానే కొని చదివేస్తాను! ఓ రేక్‌నిండా మీ పుస్తకాలే ఉన్నాయండీ!. అంతెందుకు... మీరంటే... సారీ... మీ రచన అంటే పడిచస్తాననుకోండి!''

చిన్నపిల్లలా చెప్పుకుపోతోందామె

''థాంక్స్!''

ముభావంగా వుండే వేణు కూడా ఆమె మాటలకి హాయిగా నవ్వేశాడు.

''సారీ! నా పేరు చెప్పలేదు కదూ! ఏమిటోనండీ! నా కిష్టమైనవాళ్ళు కనిపిస్తే నేను సర్వం మర్చిపోతాను! సారీ! ఏమనుకోకండి! ఆ ... ఏం చెప్తున్నాను?''

''మీ పేరు!'' నవ్వుతూ అందించాడు వేణు.

''ఓ! నా పేరు రేవతి. బి.ఏ. పాసయ్యాను. సంగీత సాహిత్యాలంటే చాలా ఇష్టం .. నా అభిమాన రచయిత మిస్టర్ వేణుమాధవ్ ఇప్పుడు హైదరాబాద్ అక్కయ్య గారింటికెళ్తున్నాను ... ఇంకా .. ''

''ఇంక చాలు!'' నవ్వేశాడు వేణు

''ఓ! సారీ!'' నవ్వేసింది రేవతికూడా

ఆమె వాగ్దాటి ముందు అతని ముభావం తల వంచేసింది. చిత్రంగా ఎన్నో కబుర్లు చెప్పాడు. ఆమె అడిగిన వాటన్నింటికీ ఓపిగ్గా జవాబులు చెప్పాడు.

''మీ కథలన్నింటిలోనూ ... నాకు చాలా నచ్చింది ... ఆఁ ... పల్లెటూరు ... బాల వితంతువు ...''

''కుంకుమరేఖ!'' అందించాడు వేణు.

''ఎస్! ఎస్! కుంకుమరేఖ నాకు చాలా నచ్చింది!'' అంది గంభీరంగా రేవతి.

''ఆ కథంటే నాకూ ఇష్టమే!'' అన్నాడు వేణు ఆరాధనగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

అతని చూపులకి బిత్తరపోయింది రేవతి.

''ఏమిటా చూపు?'' అంటూ డబాయించింది.

బిత్తరపోయిన వేణు —

''సారీ!'' అనేశాడు కంగారుగా.

''ఎందుకు?''

''అదే ... మీ కళ్ళల్లోకి చూసినందుకు!''

''భలేవారే! ఓ ఆడపిల్ల మాటలకంత కంగారు పడిపోతున్నారు. మీరేం రచయితలండీ బాబూ!'' పకపక నవ్వింది రేవతి.

వేణు మాట్లాడలేదు.

''సరే! ప్రస్తుతం ఏం రాస్తున్నారు?'' మాట మార్చింది రేవతి.

''అది సరే!... ఇన్ని కథలలో నా కథ

కుతూహలంగా అడిగాడు వేణు.

ఆ ప్రశ్నకి తృళ్ళిపడింది రేవతి.

"బావుంది కనుక!" అంది ఏదో ఆలోచిస్తూ.

"అయితే మిగతా కథలు బాగాలేవా ?"

"అబ్బెబ్బె!... అదికాదు..." కంగారు పడిపోయింది రేవతి.

ఆమె కంగారుకు చిన్నగా నవ్వాడు వేణు

"మీరు చక్కగా నవ్వుతారు!" సిగ్గుపడుతూ అంది రేవతి.

"థాంక్స్!..." చిలిపిగా ఆమెకేసి చూస్తూ అన్నాడు వేణు.

అతని ప్రవర్తన అతనికే వింతగా తోచింది. "ఎప్పుడూ లేంది ఓ ఆడపిల్లని చూసి ఇంత ఇదైపోతున్నానేమిటా" అనుకుంటే అదోరకమైన మందహాసం అతని పెదవులమీద లాస్యం చేసింది.

"ఏమిటి మీలోమీరే నవ్వుకుంటున్నారు ?" అంది రేవతి ఓరగా చూస్తూ.

"ఏదో గుర్తొచ్చింది!" మళ్ళీ నవ్వాడు వేణు.

"నాకు చెప్పకూడదా?" చిన్ననోటిని మరీ చిన్నగా ముడుస్తూ అంది రేవతి.

"చెప్తే మీరు నన్నో రౌడీకింద జమకడతారేమోనని!" భయం నటించాడు వేణు.

"అలాంటి భయం ఏమీ అక్కర్లేదు! మీ మనసులో వున్నది నిర్భయంగా చెప్పండి!" అంది రేవతి కుతూహలంగా చూస్తూ.

"ఇంత అందమైన ఆడపిల్ల నన్ను నా కథల్ని పొగుడుతూంటే ఓహ్!... పండు వెన్నెల్లో మల్లెలనడుము శయనించినట్టుంది!" అన్నాడు వేణు తన్మయత్వంగా.

"ఎంతైనా రచయితకదా... ఎప్పుడూ ఊహాలోకంలోనే ఉంటారు!" నవ్వింది రేవతి.

చాలాసేపు ఇద్దరూ ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు.

హైదరాబాద్‌లో వాళ్ళింటికి తప్పకుండా రమ్మని అడ్రస్ ఇచ్చింది రేవతి.

రైలు వేగంగా పరుగులు తీస్తూనే వుంది. ఇద్దరూ పక్కలు పరుచుకున్నారు.

"మిస్ రేవతీ!... ఒక మాటడుగుతాను! మరోలా అనుకోరుగా ?" హటాత్తుగా అన్నాడు వేణు.

"నేనేమనుకుంటాను ?" నల్లని కాటుక కళ్ళు తిప్పుతూ అమాయకంగా అంది రేవతి.

"అహా!... ఒంటరిగా ఓ ఆడపిల్ల ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో, నైట్ జర్నీ చెయ్యడానికి సాహసించిందంటే ... ఆమె ... నిజంగా ఝాన్సీలక్ష్మి అయిుండాలి! అవునా?"

"అంటే?" తీక్షణంగా చూసింది రేవతి.

"అబ్బె!... మీరు అపార్థం చేసుకో కూడదు. నేనా మీకు కొత్త! అసలే రోజులు బాగా లేవు! ఒంటరిగా వెళ్ళిన ఆడపిల్ల ... ఏ మాత్రం క్షేమంగా ఇల్లు చేరుతుందో చెప్పలేని కాలం!... ఇప్పుడు నేను ... మిమ్మల్ని ఏమైనా చేస్తే?" అదోలా చూస్తూ అన్నాడు వేణు.

"చెయ్యరు!" గభాల్న అంది రేవతి.

"ఏమిటంత నమ్మకం?"

"మీ మొహం చూస్తే తెలియడంలా?" ఫక్కున నవ్విందామె.

"అంటే...నేనో చవటననా మీ ఉద్దేశం?" వేణు ముఖం ఎర్రబడింది.

"ఛ! ఛ!... నా వుద్దేశం అది కాదు మాధవ్‌గారూ! మిమ్మల్ని చూస్తుంటే హీరోలా వున్నారే గానీ విలన్లా లేరు! అందుకే అలా అన్నాను!" అంది రేవతి అనునయంగా.

"అయితే నేనే వస్తానని... అయ్‌మీన్ .. నాలాంటి మంచివాళ్లే తారసపడతారని ముందే ఎలా వూహించారు?" అన్నాడు వేణు వాదనగా.

"కలొచ్చింది!" అల్లరిగా నవ్వింది రేవతి.

"అంతేనా లేకపోతే జ్యోతిష్యుడైనా చెప్పాడా నాలాంటి హీరో పరిచయం అవుతాడని?" నవ్వుతూ అన్నాడు వేణు.

"రెండూనూ!"

"మరి విలన్..."

"అమ్మ బాబోయ్! ఇప్పుడు విలన్ మాట తేకండి బాబు! మిమ్మల్ని పట్టుకుని ఇంక తెల్లవార్లూ నిద్దర పోనివ్వను!" భయంగా చూస్తూ అంది రేవతి.

ఆమె భయానికి మళ్లీ నవ్వాడు వేణు.

"నాకు నిద్దరొస్తోంది!" ఒళ్ళు విరుచుకుంటూ అంది రేవతి

"ఓ! కే!... పడుకోండి! గుడ్‌నైట్!" అనేసి తన సూట్‌కేస్ తలవైపు పెట్టుకుని ముసుగు బిగించాడు వేణు.

రేవతి లేచి బాత్‌రూమ్‌కేసి వెళ్ళి, తిరిగి వచ్చి తన పక్కమీద పడుకుంది.

రైలు సాగిపోతూనే వుంది!

గాఢ నిద్రలోవున్న వేణు ఉలిక్కిపడి చూశాడు.

ఎదురుగా రేవతి నౌకర్ యాదవ్ అన్న వ్యక్తి నిల్చుని తనకేసే... తీక్షణంగా చూస్తున్నాడు.

అతని చేతిలో పిస్టలుంది!

కంగారుగా లేచి కూర్చున్నాడు వేణు.

యాదవ్ అతనికేసి పిస్టల్‌ని గురిపెట్టి, స్టడీగా నిల్చున్నాడు.

అయోమయంగా చూశాడు వేణు.

"మిస్టర్ మాధవ్! మీ సూట్‌కేస్ ఇలా ఇస్తారా?" సన్నగా నవ్వుతూ అంది రేవతి.

కొయ్యబారిపోయాడు వేణు.

"ఏమిటీ అన్యాయం?" అన్నాడు తెచ్చి పెట్టుకున్న ధైర్యంతో. అతనికి ముచ్చెమటలు పోస్తున్నాయి!

"అన్యాయం ఏం లేదు మాధవ్‌గారూ!... మర్యాదగా మీ దగ్గరున్న ఆ సూట్‌కేస్ ఇలా ఇచ్చేస్తే వచ్చే స్టేషన్‌లో మేం దిగేస్తాం! ... ఆపై హాయిగా పడుకుని నిద్రపోవచ్చు!..." అదే నవ్వుతో అంది రేవతి.

బిత్తరపోయాడు వేణు.

"కంగారుగా వుంది కదూ!... నిజమే! మనం ఊహించనివి జరుగుతూంటాయప్పుడప్పుడు. అందులోనే వుంది థ్రిల్!... ప్లీజ్! ఇచ్చెయ్యండి! క్విక్!"

మెల్లగానే అన్నా ఆమె మాట కఠినంగా ఉంది!

"ఇ...ఈ ... పెట్టెలో .. ఏం లేవు!" తడారి పోతున్న గొంతుతో అన్నాడు వేణు.

"ఏం లేవా?"

"అ...దే...ఒక జత బట్టలు తప్ప!

పెద్దగా నవ్వింది రేవతి.

రు 40,500 విలువ చేసే బహుమతులు గెలవండి

1వ బహుమతి · ఏజ్డీ మోటార్ సైకిల్ లేదా రు. 13,000 నగదు., 2 రెండవ బహుమతులు: కలర్ టీవీ లేదా రు.9,000 నగదు ఒక్కొక్కటి 10 మూడవ బహుమతులు: క్వార్ట్జ్ క్రిస్టల్ చేతి గడియారాలు లేద రు. 900 నగదు ఒక్కొక్కటి.

200 మిక్సర్-కమ్-గ్రైండర్‌లు ప్రతీ వారం! ప్రవేశ రుసుం లేదు

- 100 మూడు స్పీడ్‌ల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు తగ్గింపు ధర రు 480/-కి
- 100 రెండు స్పీడ్‌ల మిక్సర్-కమ్-గ్రైండర్‌లు తగ్గింపు ధర రు. 315/-కి.
- 100 రెండు బ్యాండ్‌ల ట్రాన్సిస్టర్‌లు తగ్గింపు ధర రు 220/-కి.

ఇది చెయిన్ లింక్ పథకం క్రింద అమ్మకాలను పెంచేందుకు ఉద్దేశించిన పథకం

ఈ ప్రశ్నలకు సరైన సమాధానం ఏదో దాని దగ్గర టిక్కు (✓) పెట్టండి.

ఎ) ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ఏది? హైదరాబాదు/సికిందరాబాదు.

బి) ఏది బాగా పేరు గల పట్టణం? వైజాగ్/వెల్లూర్

సి) ఆంధ్ర ప్రదేశ్ అధికార భాష ఏది? తెలుగు/కన్నడ

డి) ప్రఖ్యాతి పొందిన దేవాలయం ఏది? తిరుపతి/కాళహస్తి

మీ ఎంట్రీలను, తెల్ల కాగితం పైన, లేదా పోస్ట్ కార్డు పైన ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రం వ్రాసి 15 రోజులలోగా పంపించండి. ఆ వారంలో అందిన కరెక్టు ఎంట్రీల ఆధారంగా ప్రతీ వారం తగ్గింపు ధరలకు బహుమతులను యిస్తారు. విజేతలకు పోస్టు ద్వారా తెలియబరుస్తారు. జడ్జీల నిర్ణయం తుది నిర్ణయం. అన్ని వివాదాలు ఢిల్లీ న్యాయస్థానాల పరిధికి లోబడి ఉంటాయి.

Music & Voice (TL—AP)
P. B 7060 S. N. Puri Delhi-110065

తెల్ల మచ్చలకు చికిత్స

తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగు చేసేందుకు గాను మా మందు కనిపెట్టబడింది చికిత్సను ఎనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది. జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి. మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారణకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది. రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివరాలను వ్రాయండి.

దాంపత్య జీవితాన్ని ఆనందించండి

బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనందభరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టుకు డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడును చల్లపరుస్తుంది. ఒక కోర్స్‌లో 3 ఫైల్స్ ధర రూ 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం

SHYAM AYURVED BHAVAN (AP)
P.O. KATRI SARAI (GAYA) PIN : 805 105

ఆమె నవ్వుకు తృళ్ళిపడ్డాడు వేణు.

"మిస్టర్ మాధవ్!.. అందులో ఓ జత బట్టలే వున్నాయో ఓ రెండు లకారాలే వున్నాయో మాకు బాగా తెలుసు! అల్లరి చెయ్యకుండా ముందా పెట్టె ఇచ్చెయమ్మా!" అతని చెంపల్ని మృదువుగా నొక్కుతూ అంది రేవతి.

దీనంగా చూశాడతను.

"తొందరగా ఇయ్ బే!" అరిచాడు యాదవ్.

"నిజంగా. ఇందులో బట్టలు తప్ప ఇంకేం లేవు యాదవ్!" అన్నాడు ఆఖరి ప్రయత్నంగా.

"ఏయ్! మిస్టర్! ... ఇందులో బట్టల్లేవు. కానీ రెండులక్షల కరెన్సీ వుంది! అది నీ పొలం అమ్మిన తాలూకు సొమ్ము! స్నేహితులు డ్రాఫ్ట్ రూపంగా తీసికెళ్ళమన్నా వినకుండా మొండి ధైర్యంతో డబ్బుగానే తీసికెళ్తున్నావు! ఇవి చాలా...ఇంకా వివరాలు కావాలా?" వ్యంగ్యంగా అన్నాడు యాదవ్.

వేణు ముఖం పాలిపోయింది.

"నిజంగా నీ ధైర్యానికి నా జోహార్లు మాధవ్! త్వరగా ఆ పెట్టె ఇలా ఇచ్చెయ్యి!... అవతల స్టేషన్ వచ్చేస్తోంది." తొందర పెట్టింది రేవతి

"అంటే...నువ్వు నా అభిమానివి కాదా?" లోగొంతుతో అన్నాడు మాధవ్.

ఆమె పెద్దగా నవ్వింది.

"నీ అభిమానినా? వాటే జోక్! అసలు నువ్వు రైటర్‌వన్న సంగతే నాకు తెలియదు! మా బాస్ నీ గురించి చెప్తూ, నువ్వో రచయితవనీ, ఆ రూట్‌లోనే వెళ్లమనీ చెప్తే...కాస్త సమయస్ఫూర్తిగా నాటకం ఆడి రక్తి కట్టించాను" అంది.

నిరాశగా తలవంచేశాడు వేణు.

"అదిగో స్టేషనొచ్చేస్తోంది! పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యాలని ప్రయత్నించావో... ఈ రివాల్వర్‌లో ఉన్న గుళ్ళు సరాసరి నీ గుండెల్లోకి చేరుకుంటాయి!" అంటూ అతని చేతిలోని సూట్‌కేస్ లాక్కుంది రేవతి.

నిస్సహాయంగా చూడ్డం తప్ప మరేం చెయ్యలేకపోయాడు వేణు.

"థాంక్యూ! మిస్టర్ వేణుమాధవ్!" అతని చెంపమీద సున్నితంగా ముద్దుపెట్టుకుంది రేవతి.

అతను ఎంజాయ్ చేసే పరిస్థితిలో లేడు.

"మిస్ రేవతీ! నా మొత్తం ఆస్తి అది! అదంతా తీసుకుని నన్ను బికారిని చెయ్యకు! ప్లీజ్!" రెండు చేతులూ జోడించాడు.

ఈసారి ఇద్దరూ నవ్వారు, అతని అమాయకత్వానికి.

"ఎక్కడో పిచ్చాడిలా వున్నావే! పులికి వైష్ణవ మతం బోధించినట్టు, మా దగ్గరా నీ వేడికోళ్ళు? సారీ! నువ్వో పెద్ద రైటర్‌విగా... మళ్ళీ ఇంతకన్నా... ఎక్కువే సంపాదించుకోవచ్చు! ఇంక మాకు శలవిస్తావా?" అంది అల్లరిగా రేవతి.

ట్రైన్ భయంకరంగా అరిచింది!

తృళ్ళిపడి స్టడీగా నిల్చున్నారు రేవతి, యాదవ్. స్టేషన్‌లో బండి ఆగింది!

దాదాపు పదిమందికూడా దిగలేదక్కడ.

ట్రైన్ తిరిగి కదిలింది.

పిస్టల్ వేణుకేసి గురిపెట్టే రన్నింగ్ ట్రైన్‌లోంచి దిగేశారు.

దాదాపు ఏడుస్తున్నట్టు చూస్తున్న వేణుకేసి నవ్వుతూ చూసి, గాలిలో ఓ ముద్దు విసిరి — "గుడ్‌బై మై డియర్ ఫ్రెండ్!... నా తెలివిముందు నీ తెలివి బలాదూర్!" గర్వంగా నవ్వుతూ నిశీధిలో కలిసిపోయింది రేవతి యాదవ్‌తోసహా.

ట్రైన్ వెళ్ళిపోయేదాకా — దూరంనించి చూసి, గబగబా ఉత్సాహంగా నిర్ణీత ప్రదేశానికి చేరుకున్నారిద్దరూ.

ఆతృతగా పెట్టె తెరిచింది రేవతి.

"మై గాడ్!" అప్రయత్నంగా అంది.

"ఏమిటి?" కంగారుగా చూశాడు యాదవ్.

పెట్టెలో ఏవో పుస్తకాలుతప్ప కరెన్సీకాదు కదా... ఒక మంచి పేంట్‌కూడా లేదు.

ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

పుస్తకాలన్నీ ఎడాపెడా పడేసిన రేవతికి ఓ కాయితం కనిపించి తృళ్ళిపడింది.

దానిమీద "మిస్ రేవతికి" అమంది. ఆతృతగా విప్పి చదివింది.

అందులో ఇలా వుంది!

మై డియర్ రేవతీ!

పాపం! ఆడపిల్లవి పెద్ద సాహసమే చేశావ్!... కానీ... ఏం లాభం... చిత్తుగా ఓడిపోయావ్! ఏం చేస్తాం అన్ని రోజులు మనవి కావు!

నీ వాలకం నేను స్టేషన్‌లోనే కనిపెట్టాను. అంతేకాదు. నీ నౌకరుగా కనిపించిన వ్యక్తి మరో కంపార్ట్‌మెంట్ ఎక్కడం చూసి... ఇదేదో ఆలోచించతగ్గ కేసే అనుకున్నాను.

నీతో మాటలు కలిపాను. నా కథలగురించి చాలా మెచ్చుకున్నావ్!... కానీ... నువ్వు నా కథ ఒక్కటే చదవలేదని ఊహించడానికి ఎంతోసేపు పట్టలేదు. అసలు నీకోటి తెలుసా? కుంకుమ రేఖ అన్న కథ నేను రాయనేలేదు.

నాకు సంగతి కొంతవరకు అర్థమైంది. నువ్వు బాత్‌రూమ్‌కి వెళ్ళినప్పుడు నా డబ్బంతా తీసి తలకింద పెట్టుకుని పుస్తకాలు గట్రా సర్ది పెట్టాను పెట్టెలో. ఈ ఉత్తరం రాసి పెడుతున్నాను.

నువ్వనుకున్నంత వెధవను కానుసుమా! అది చెప్పడానికే ఇది రాసి పెడుతున్నాను.

ఒకందుకు మాత్రం మీ ఇద్దరికీ థాంక్స్ చెప్పుకుంటున్నాను. అదే నా సూట్‌కేస్ అక్కడే తెరవనందుకు

పోతే... మరోకందుక్కూడా చెప్పుకోవాలి. నేను రచయితని!...ధైర్యంచేసి ఈ ప్రయాణం చేసినందుకు... మంచి అనుభవం! నామెదడుకి మంచి మేత!

ఏది ఏమైనా... ఒంటరిగా ప్రయాణం చేస్తున్న నాకు ఓ అందమైన ఆడపిల్ల చక్కని కంపెనీ ఇవ్వడమే గాక... తియ్యని ముద్దు కూడా పెట్టింది. నిజంగా చాలా థ్రిల్లింగ్‌గా వుంది.

బై!... మీరీ ఉత్తరం చదివేసరికి నేను చాలా దూరం వెళ్తుంటాను! ఇంకెలాంటి ప్రయత్నాలు చెయ్యకు! ఎందుకంటే పక్క స్టేషన్లో పోలీసు సహాయం కోరుతాను.

ఏనీ... వే!... ఆడపిల్లవి! చాలా ఎడ్వంచర్ చేశావ్ ... సారీ!... వెరీ వెరీ సారీ.

వేణుమాధవ్! ★